తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
15 జూన్ 2024
సంపుటి : 02
సంచిక : 12
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్



- ప్రియాంకను బరిలోకి దింపేలా ప్లాన్
- కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చున్న ధీమా
- ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం
- కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు






తరంగాలు,-న్యూఢిల్లీ

మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరవాత కాంగ్రెస్‌లో మరోమారు ఆశలు చిగురిస్తున్నాయి. కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చున్న ధీమాలో ఉన్నారు. ఇప్పుడున్న ఎన్‌డిఎ పక్షాలను లాగితే ప్రభుత్వం తమే అన్న ఆలోచనలో కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. మరోవైపు ప్రియాంకను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకని వచ్చే ప్రయత్నాలు -మిగతా 2 లో



## గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు

-ఇప్పటికే ఆరుగురు అధికారులు అరెస్టు

హైదరాబాద్,
గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు అధికారులు అరెస్టు అయ్యారు. ఇప్పుడు ఈడీ జోక్యంతో ఇంకా ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి నెలకొంది. ఈడీ కేసు నమోదు చేసి 24 గంటలు కాకముందే తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో కేంద్రంగా మారిన పశు సంవర్ధక శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే ఆ శాఖ అధికారులకు లేఖ రాసిన ఈడీ అధికారులు... పలు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీలో అక్రమాలు -మిగతా 2 లో




## ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

### గడువును పొడిగించిన ఉడాయ్

తరంగాలు,హైదరాబాద్,

ఆధార్‌ను వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి గడువును మరో మూడు నెలల వరకూ పొడిగిస్తున్నట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) ప్రకటించింది. గతంలో ఇచ్చిన గడువు శుక్రవారం నాటికి ముగియడంతో -మిగతా 2 లో

## ధరణి పోర్టల్‌ను సంస్కరించే పని

- గత బిఆర్ఎస్ తీరుతో ఎందరికో నష్టం
- బాధితులందరికీ న్యాయం చేస్తాం
- ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమీక్ష

తరంగాలు,హైదరాబాద్





గత భారాస ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూసమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికే ధరణి పోర్టల్‌ను పునర్‌వ్యవస్థీకరించి, భూ వ్యవహారాలకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో -మిగతా 2 లో



## డిప్యూటి సిఎం గా పవన్ కళ్యాణ్

- అనుకున్నట్టుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ శాఖలు

తరంగాలు,-అమరావతి,

అనుకున్నట్లుగానే పవన్ కల్యాణ్ డిప్యూటి సిఎంగా తను కోరుకున్న పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను సాధించారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో నూతనంగా ఎన్నుకోబడిన కూటమి ఎమ్మెల్యేలు -మిగతా 2 లో



## నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ

- సుప్రీంలో మరో పిటిషన్ దాఖలు
- జూలై8న అన్నీ కలిపి విచారిస్తామన్న ధర్మాసనం

తరంగాలు,న్యూఢిల్లీ,

ఎంబీబీఎస్, బీడీఎస్.. ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024పై పెద్ద ఎత్తున వివాదం చెలరేగిన క్రమంలో, దీనిపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్షలో పేపర్ లీక్, ఇతర అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ విచారణ సందర్భంగా -మిగతా 2 లో



## కెసిఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ

- విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు
- నేటితో ముగియనున్న గడువు

తరంగాలు,హైదరాబాద్

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు,కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్ ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్ మాత్రం జూన్ 15వ తేదీ వరకు -మిగతా 2 లో

# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?

(మొదటి తరువాయి)

దాదాపుగా ఖరారు అయ్యాయి. రాహుల గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేస్తే అక్కడ ప్రియాంకను నిలబెట్టేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమచారం. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ స్థానానికి రాజీనామా చేయనున్నారని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికైన రాహుల్ గాంధీ.. ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. టీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు చోట్ల నుంచి పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ రాహుల్ ఎంపీగా పోటీ చేశారు. ఈ రెండు చోట్లా రాహుల్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే, నిబంధన ప్రకారం.. ఎన్నికల ఫలితాలు విడుదలైన రెండు వారాల్లో ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇటీవల వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించారు రాహుల్.. వయనాడ్, రాయబరేలీ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ఉండే నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. మరి రాహుల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. రాహుల్ గాంధీ వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేస్తే ఆ చోటు నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ కూడా అప్పుడే ప్రారంభమైంది. వయనాడ్ నియోజకవర్గానికి రాహుల్ రిజైన్ చేస్తే.. అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లేదంటే కేరళకు చెందిన సీనియర్ నేతను అక్కడి నుంచి పోటీకి దించే అవకాశం కూడా ఉందంటున్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే యూపీలో కాంగ్రెస్ పుంజుకోవడం అనివార్యం. అందుకే.. రాహుల్ గాంధీ రాయబరేలీ స్థానంలోనే కొనసాగాలని యూపీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో రాహుల్ సైతం రాయబరేలీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రియాంకా వయనాడ్ నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని, దీంతో అక్కడ జరిగే ఉపఎన్నికలో ప్రియాంక పోటీచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక.. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై పోటీచేస్తారని ప్రచారం జరిగింది. అమెకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో అదంతా ఒట్టి ప్రచారమేనని తేలిపోయింది. తర్వాత 2022లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తానే ముఖ్యమంత్రి అభ్యర్థినంటూ పేర్కొన్నారు కూడా. కానీ, తర్వాత ఆ మాటలను వెనక్కి తీసుకున్న ఆమె.. ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. ఇక తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తన తల్లి సోనియా గాంధీ ఇన్నాళ్లు ప్రాతినిథ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీచేస్తారని అంతా అనుకున్నారు. కానీ అక్కడ రాహుల్ పోటీచేసి విజయం సాధించారు. అయితే కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్.. వయనాడ్‌ను అట్టిపెట్టుకుని రాయ్‌బరేలి స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రచారమూ జరిగింది. అయితే ఇప్పుడు వయనాడ్‌పూ ఆయన వదిలిపెడతారని చర్చ జరుగుతున్నది. దీంతో ఇక్కడ ప్రియాంకను నిలబెట్టి దక్షిణాదిలో మరింతగా ప్రచారం చేయాలని చూస్తున్నారు.

## ధరణి పోర్టల్‌ను సంస్కరించే పని

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం హడావుడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ఈ పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంతో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నాం. ఈ పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేసేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాం. ఈ కమిటీ ఇచ్చిన సిఫారసులపై సమావేశంలో చర్చించాం. కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే ముందే అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తాం'అని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూసంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతోపాటు 18 రాష్ట్రాల్లోని ఆర్‌వోఆర్ యాక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిందని మంత్రి తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రైబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించినట్లు చెప్పారు. ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతోపాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా, అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా మార్పులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బిలో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## కెసిఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ

(మొదటి తరువాయి)

గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24 గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ఎ÷-లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల పక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్‌కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం పక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్య లేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నా మని అన్నారు.

## నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ

(మొదటి తరువాయి)

కోటా ఆత్మహత్యల ప్రస్తావన తీసుకురాగా.. సర్వోన్నత న్యాయస్థానం సున్నితంగా మందలించింది. నీట్ పరీక్షలో అక్రమాల ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన ఓ న్యాయవాది.. రాజస్థాన్‌లోని కోటా నగరంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యల అంశాన్ని ప్రస్తావించారు. దీనికి ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కోటాలో ఆత్మహత్యలకు నీట్ యూజీ 2024 ఫలితాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర, భావోద్వేగ వాదనలు ఇక్కడ చేయొద్దని సూచించింది. అనంతరం ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సుప్రీం నోటీసులు జారీ చేసింది. వీటితో పాటు సీబీఐ, బిహార్ ప్రభుత్వానికి కూడా ధర్మాసనం నోటీసులిచ్చింది. దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షకు సంబంధించి దాఖలైన ఇతర పెండింగ్ పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని స్పష్టం చేసింది. బిహార్‌లో నీట్ ప్రశ్నాపత్నం లీకైనట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు.

## ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

(మొదటి తరువాయి)

ఈ తుది తేదీని మరో 3 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఉడాయ్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పెరిగిన గడువు ప్రకారం దేశంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులోని వివరాలను 14 సెప్టెంబరు 2024 వరకూ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆధార్ గుర్తింపు కార్డుల్లో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ కావడంతో బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుండి వృద్ధాప్య పింఛను వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుడిగా గుర్తించేంత వరకూ ఉపయోగపడుతోంది. అలాగ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుండి ఎయిర్ బస్ టిక్కెట్ వరకూ, పాఠశాలల్లో అడ్మిషన్ల నుండి పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగంలో చేరేంత వరకూ ఆధార్ కీలకంగా మారింది. జననం నుండి మరణం వరకూ ప్రతీ దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆధార్ కార్డు అనేది ఒక వ్యక్తికి జాతక చక్రంగా మారింది. దీనిలో ఆ వ్యక్తి పేరు, జండర్, చిరునామా, వయస్సు, ఐరిష్, బయోమెట్రిక్ సమాచారం పూర్తిగా నిక్షిప్తమై ఉంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోకపోతే సదరు వ్యక్తి జాతకమే మారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల వరకూ ఎటువంటి ప్రయోజనం పొందాలన్నా ఆధార్ అవసరం. అలాగే ఆధార్ అప్‌డేట్ కూడా అందే అవసరం. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఉంటే అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ ఉడాయ్ సూచించింది. వివరాలను నవీకరించడానికి అసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ ఉచితంగా అప్‌డేట్ చేసే సదుపాయం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఒకవేళ ఆధార్ కేంద్రానికి వెళ్ళి వివరాలను నవీకరించుకోవాలంటే అందుకు కొంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

## గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు

(మొదటి తరువాయి)

జరిగినట్టు తేల్చింది. అవినీతి నిరోధక శాఖను రంగప్రవేశంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెయ్యికోట్లకుపైగా అవినీతి జరిగినట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి ఆరుగురు అధికారులను అరెస్టు చేశారు. ఏసీబీ దర్యాప్తు ఆధారంగా ఇందులో మనీలాండరింగ్ జరిగినట్టు నిర్ధారించుకున్న తర్వాత ఈడీ జోక్యం చేసుకొని కేసు నమోదు చేసింది. దీంతో ఇది ఎవరి మెడకు చుట్టుకుంటుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## డిప్యూటి సిఎం గా పవన్ కళ్యాణ్

(మొదటి తరువాయి)

మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఏయే శాఖకు ఎవరెవరు మంత్రి అనే విషయాన్ని శుక్రవారం వరకు ప్రకటించలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు తిరుపతిలో తన మొక్కులు తీర్చుకుని, గురువారం సాయంత్రం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు అంటే శుక్రవారం.. కేబినెట్ మినిస్టర్స్ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అనే విషయాన్ని చంద్రబాబు ప్రకటించక ముందే కేంద్ర మంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. డిప్యూటీ సీఎంతో పాటు హోమ్ మినిస్టర్ కూడా పవన్ కళ్యాణెళి అనేలా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో ప్రచారం జరిగినా.. ఫైనల్‌గా పవన్ కళ్యాణ్‌కు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా నియమిస్తూ అధికారికంగా విడుదల చేసిన జాబితాలో ప్రకటించారు. పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ శాఖలపై ఆసక్తి ఉన్నట్లుగా కూడా వార్తలు వైరల్ అయ్యాయి. ఇక ఈ ప్రకటనతో ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు పాఠ్యపుస్తకాల్లో ముందుమాట

**-ముందుమాట పేజీ మాత్రమే మార్పు**
**-తప్పులపై సర్కార్ దిద్దుబాటు చర్యలు**
**-ఇద్దరు అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం**

తరంగాలు, హైదరాబాద్,

తెలుగు పాఠ్యపుస్తకం ముందు మాటలో తప్పులపై ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి శ్రీనివాసచారి, రాధారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌కు బాధ్యతలు అప్పగించారు. టీఆర్‌ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కి ముద్రణ సేవల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు. తెలంగాణలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన తెలుగు వాచకం పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోనున్నారు. పంపిణీ చేయని వాటిని పిల్లలకు ఇవ్వకుండా నిలిపివేశారు.

# కబ్జాకు గురైన స్థలాలన్నీ పేదలకు పంచుతాం

**-అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తాం**
**-ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల**

కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి..వాటిని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గురువారం పెద్దతండా, చిన్నతండా, వరంగల్ క్రాస్ రోడ్, జలగం నగర్ లలో నిర్వహించిన ప్రజల చేంతకే మీ శీనన్న కార్యక్రమాలకు హాజరయ్యారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇంటి స్థలం సమస్య ఎవరికీ రానీయకుండా చూస్తామని అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి తానే కాబట్టి కొద్ది రోజుల్లోనే పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా రాబోయే మూడేళ్లలో అర్హులందరికీ మంజూరు చేస్తామని అభయమిచ్చారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా సమస్యలు తీరుస్తా గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పేదోడి కష్టం తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని.. ప్రజల ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనం గోడు విన్నానని, ఆ సమస్యలకు నేరుగా పరిష్కారం చూపాలనే ప్రజల చెంతకు వెళుతున్నానని అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా ప్రభుత్వ ఫలాలు అందించే బాధ్యత చూస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ లబ్ధి కలిగేలా పాలన సాగుతోందని అన్నారు.

## రాజపేట ఎస్సైకి వినతిపత్రం అందచేసిన విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రాజాపేట పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బక్రీద్ పండుగ సందర్భంగా రాజాపేట మండలంలో మరియు పరిసర గ్రామాలలో అక్రమంగా గోహత్యలు విచ్చల విడిగా గోవధ జరుగుతున్నది. హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలుగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోగలరని. ఈ విషయం గురుంచి పలుమార్లు తమరికి ఫిర్యాదు చేయడం జరిగింది అయిన కూడా గోవధలు ఆగడం లేదు కావున తగిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజపేట ఎస్సైకి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాజాపేట అధ్యక్షులు భోగ జ్ఞానేంధర్ విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సంతోష్ రెడ్డి. బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్ మండల సహసంయోజక్ కోయ అమర్ అయిరేని శ్రీధర్ పబ్బోజు శ్రీధర్ రేగొండ మాధవ్ వెంకటేష్ కృష్ణ చింటూ ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి





**తరంగాలు/అడవిదేవులపల్లి**
ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముదుమాణిక్యం గ్రామానికి చెందిన పచ్చిపాల లక్ష్మీనారాయణ తెల్లవారుజామున ట్రాక్టర్ అన్లోడింగ్ చేసి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో డ్రైవర్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్ కి తరలించారు. లక్ష్మీనారాయణ పార్థీవ దేహాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ఏరియా హాస్పిటల్ లో సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతుని తల్లిదండ్రులను ఓదార్చారు.

## కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కార్యదర్శిగా కోగిల సుధాకర్



**తరంగాలు/ వరంగల్ జిల్లా ప్రతినిధి:**
జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన కోగిల సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఫౌండర్స్ జాతీయ అధ్యక్షుడు గుర్విందర్ మెహత ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వర్కర్స్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ అలీ సుధాకర్ కు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా సయ్యద్ షబ్బీర్ మాట్లాడుతూ సుధాకర్ 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న విధానాన్ని బట్టి ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను పదవిని ఒక హెూదాగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషిచేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. వరంగల్ జిల్లా కమిటీ జిల్లా వర్కర్స్ ప్రెసిడెంట్ అడప మహేష్. రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన అరూరి అశోక్ ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను ఐనవోలు ఎంపిపి మార్నేని మధుమతి- రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంబించారు. అనంతరం వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,ఎంపిపి మార్నేని మధుమతి- రవీందర్ రావు లకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే వెంట ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ మధు గౌడ్ ,ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, గ్రామ మాజీ సర్పంచ్ రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పైండ్ల సంపత్ , మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి లో సుంకిరెడ్డి పర్యటన



**తరంగాలు, కల్వకుర్తి**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేడు ఉదయం 11 గంటలకు వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పోచమ్మ తండా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది కాగా కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## సీజనల్ వ్యాదులపై గ్రామ సభ నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి రమేష్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై ఆవగాహన కలిపించారు. ఈసందర్భంగా కార్యదర్శి ఉక్కుర్తి రమేష్ మాట్లాడుతూ గృహసముదాయాల పరిసర ప్రాంతాలలో నీరు నిల్వలను చేరకుండా చూడాలని కోరారు. గృహ పరిసరాల్లో చెత్త లేకుండా చూసుకోవాలి అని అన్నారు. ఇండ్లలోని చెత్తను తడి పోడి చెత్తను వేరువేరుగా చెత్తబుట్టలలో వేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు ట్రాక్టర్ ట్రాలీలో వేరువేరు ఆరలలో వేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్చ్ఎం సంతోష, మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఐకేపీ వివోఏ నోముల సరిత, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఏన్ రవిందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన మాధవరెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్వి నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చి ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహాదేవ రెడ్డిని ఆత్మకూరు(ఎం)మండల భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహ్మద్,ఆలేరు నియోజకవర్గ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు పంజల రాజు గౌడ్,విద్యార్థి విభాగం మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి,గట్టు విశాల్ ,నాతి వినయ్,ఎలగందుల సాయికుమార్, కొమరాజుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపూర్ గ్రామంలో శ్రీదేవి భూదేవి వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహెూత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు. నిర్వహకులు బీర్ల ఐలయ్యని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున తాను సొంతంగా సహకరిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ఉండాలన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారు కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల బిఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు ఏనూతుల వంశీకృష్ణ మరియు సంజు మరియు వలందాస్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలని గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సభ

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో శుక్రవారం రోజు ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సభను నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠలలపైన అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాద్యాయులు ఉపాధ్యాయ శిక్షణ పొంది ప్రభుత్వం నిర్వహించే పరీక్షలలో ఉత్తీర్ణత సాదించినవారు మాత్రమే ఉపాద్యాయులుగా నియామకం అవుతారు. వారు విద్యార్థులను మంచి నైపుణ్యం కలిగిన వారిగా తయారుచేస్తారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు,వర్కుబుక్స్, ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫామ్,షూస్,ఉచితంగా మధ్యాహ్నం భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు, రాగి జావా, రుచితో పాటు పుష్టికరమైన భోజనం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. మేము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈరోజు ఇలా ఉపాద్యాయులుగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడకూడదని ప్రైవేట్ పాఠశాలలకన్న మిన్నగా బోధన ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్,మహిళ సంఘం అధ్యక్షులు, వివీకే, ఉపాధి హామీ ఏఫ్ఏ,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చాలి

**-సిపిఎం డిమాండ్.**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాటి ఎంపీ నేటి స్థానిక జిల్లా మంత్రి భువనగిరి ఎమ్మెల్యే,ఎంపీ లు త్రిబుల్ ఆర్ బాధితులకు మేము అధికారంలోకి వస్తే అలైన్మెంట్ ను మారుస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ముందు చేసిన అలైన్మెంట్ను మార్చి చిన్న సన్నకారు రైతులకు చెందిన భూములను కోల్పోయే విధంగా రోడ్డు నిర్మాణం కోసం చేర్పులు, మార్పులుచేసిందన్నారు దీనిపై భూ నిర్వాసితులతో పాటు రైతు సంఘాలు సంస్థలు అనేక రాజకీయ పార్టీలు ఆందోళననిర్వహించాయన్నారు నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేటి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మమ్మల్ని ఎమ్మెల్యే ఎంపీలుగా గెలిపిస్తే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని చెప్పి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారా? లేదో దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని వర్కట్ పల్లి,గోకారం,పహిల్వాన్ పురం,పొద్దుటూర్,రెడ్ల రేపాక ఐదు గ్రామాల్లో ఈ రోడ్డు రావడంతో అనేకమంది చిన్న సన్నకారు రైతులు తమ భూములు కోల్పోవాల్సి, వస్తుందన్నారు మరొక పక్క చౌటుప్పల్ ఆర్డీవో జంక్షన్ల కోసం 103 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని దీనికి ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని ప్రకటించారన్నారు రైతులు భూములు ఇవ్వమని తెగేసి చెబుతున్న మళ్లీ రైతులతో ఆర్డీవోల పరిధిలో అభిప్రాయ సేకరణ చేయాలని పాస్ పుస్తకాలు మిగతా డాక్యుమెంట్లు తీసుకురావాలని అధికారులుఆదేశించడం ఏమిటని ప్రశ్నించారు ఇప్పటికైనా స్థానిక జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వెంటనే స్పందించాలని అలైన్మెంట్ను మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతోపోరాడాలని ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలనునెరవేర్చాలని డిమాండ్ చేశారు.




# సీతారామ ప్రాజెక్ట్ ఏన్కూర్ లింక్ కెనాల్ పనులు పూర్తి చేయాలి

**-ఉపముఖ్యమంత్రి బట్టి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఏన్కూరు లింక్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి లింక్ కెనాల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కెనాల్ వెంబడి వెళ్లి, పనుల పురోగతిని చూసి, ఎంత మేర పనులు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్ లోగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టు స్థిరీకరణ, కొత్త ఆయకట్టు కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏన్కూరు లింక్ కెనాల్ ను రూ. 77.05 కోట్ల అంచనాలతో చేపట్టామన్నారు. కెనాల్ పొడవు 8.69 కి.మీ. ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి 1.8 కి.మీ., ఖమ్మం జిల్లాకు సంబంధించి 6.89 కి.మీ. మేర ఉన్నట్లు వారు అన్నారు. లింక్ కెనాల్ పనుల పూర్తితో 118933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ తో పాటు, 7115 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. లేబర్, మెషీనరీని పెంచి పనుల్లో వేగం పెంచాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో, లింక్ కెనాల్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ లు విద్యాసాగర్, ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ఇఇ అర్జున్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనాటి చదువే.. రేపు మనకీ స్థిర ఆస్థి

**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**
వేంసూరు మండలం మర్లపాడు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రొ" జయశంకర్ బడిబాట కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదివిన మేము ఈరోజు ఒక డాక్టర్ గా, ఒక ఎమ్మెల్యే గా సమాజం లో ఉన్నత స్థాయి లో వున్నామనీ,అలాగే మా లాగా ప్రభుత్వ పాఠశాల లో చదువుకొని వారి ఇష్టమైన రంగం లో దేశం లోనే గొప్ప గొప్ప పొజిషన్ లో వున్నారన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల లో ఉన్నత విద్యకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ఏం ఈ ఓ, ఎంపీడీవో, డిటి, ఆర్ డబ్ల్యూ ఏస్, డీ ఈ,పాఠశాల ప్రిన్సిపాల్,పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లి తండ్రులు,కందుకూరు గ్రామ,వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50శాతం రాయితీ కల్పించాలి...


**- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన టీజెయు అధ్యక్షుడు ఎండీ షానూర్..**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగేను కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50శాతం రాయితీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. దానికి వారు సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్, జర్నలిస్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలపై స్పందించిన సీఎంకి ధన్యవాదాలు తెలిపిన గ్రామీణ వైద్యుల సంఘం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల క్లినిక్ లపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ , స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరుతో తనిఖీలు , దాడుల చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు పి ఎం పి , ఆర్ ఎం పి సంక్షేమ సంఘం , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర నాయకులు నేతి రాజేశ్వర్ రావు , పోనుగోటి హనుమంతరావు మరియు వివిధ జిల్లాల గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామీణ వైద్యుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు .వారు వినతిపత్రం చదివిన వెంటనే స్పందించి గ్రామీణ వైద్యులపై దాడులను , తనిఖీలను వెంటనే ఆపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . మీరు చెప్పేదాక నా దృష్టికి గ్రామీణ వైద్యుల సమస్య రాలేదని మీకు మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు దామోదర రాజనర్సింహాకి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ఆత్మకూరు(ఎం) మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .



## కీ.శే.వేం పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
హనుమకొండలోని సీఎస్ ఆర్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సోదరుడు కీ,శే వేం పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## బక్రీద్ సందర్బంగా కటిక వాళ్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన ఇంతజార్గంజ్ సి ఐ

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
ఈనెల 17వ తారీకు బక్రీద్ పండుగ సందర్భంగా ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కటిక వాళ్లను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది సీఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ వెటర్నరీ అధికారి పర్మిషన్ ఉన్న పశువులను మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ వైద్యుడు సర్టిఫికెట్ ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ అనుమతి ఉన్న కబేలా పశువధశాల లో మాత్రమే వధించాలి ఎట్టి పరిస్థితుల్లో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై ఇండ్లలో పశువులను వధించడం మాంసాన్ని విక్రయించడం చట్టరీత్యా నేరం అందరూ మంచి సంతోషకరమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యపలా కలపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాజెక్టులకు సంబంధించి, వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వే లైన్ కు సంబంధించి, జిల్లాలో 59.17 హెక్టార్ల భూసేకరణ జరపాల్సివుండగా, 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాధీనం చేసుకొని, రైల్వే లకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి, మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్ ల మధ్య రైల్వే డబ్లింగ్ లెన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి, కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045 ఎకరాల భూసేకరణ కు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి, పిఎన్ పబ్లిష్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి, చింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వే లకు అప్పగించాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణ కు గాను, 507.2925 ఎకరాలకు అవార్డ్ పాస్ కాగా, రూ. 144.84 కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు అన్నారు. ఇంకనూ 40.1875 ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 407.0450 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ. 98.34 కోట్లు పరిహారం చెల్లించినట్లు, ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ. 88.94 కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (పాలేరు లింక్ కెనాల్) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34 ఎకరాల భూసేకరణ కుగాను, 1569.39 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటి వరకు భూ పరిహారం క్రింద రూ. 93.39 కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ.7.30 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15 ఎకరాల భూసేకరణ కు గాను 325.30 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రూ. 19.59 కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసేమన్నారు. ఏన్కూరు వద్ద 18 ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్ట్ ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు 190.16 ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ, రోడ్ల విస్తరణ, ఆర్ యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీ కి సంబంధించి జేవీఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి,జాయింట్ సర్వే లు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని,అభివృద్ధి కి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారుల, రోడ్లుభవనాల, ఇర్రిగేషన్, మునిసిపల్, రైల్వే శాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల,ఎంపీ చామల



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం రోజు జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీలను అభివృద్ధి చేయలేదు. పేరుకు మాత్రమే మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వాటికి సొంత భవనాలు లేవు.ఎంపీ నిధుల నుంచి, ఎమ్మెల్యే నిధుల నుంచి ఆలేరు మున్సిపాలిటీని అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వెచ్చించి అగ్రగామిగా నిలుపుతామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంకి చెందిన సింగిరెడ్డి బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఎల్ఓసి కి అప్లైచేయడం జరిగింది.దీనితో తన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయల చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు,కొంతం వెంకట్ రెడ్డి,కొంతం తిరుమల్ రెడ్డి,కొంతం నర్సిరెడ్డి,చిలుగూరి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందిస్తున్నాం

**- పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు**



**పినపాక /తరంగాలు**

ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మెరుగైన విద్యను అందిస్తున్నామని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పినపాక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల విషయమై మాట్లాడారు. పినపాక జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం సైతం అందుబాటులో ఉందని తెలిపారు. కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందిస్తున్నట్లుగా తెలిపారు. దూరం నుంచి వచ్చే అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం ఉందని, అమ్మాయిలకు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అందించే సౌకర్యాలను, కళాశాలలో గల సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.ల

## లారీ బోల్తా ఇద్దరు మృతి





**తరంగాలు-గూడూరు**

గూడూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తెల్లవారుజామున బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపై మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వెళ్తున్న వెదురు బొంగుల లారీ ఒక్కసారి గా అదుపుతప్పి బీభత్సం సృష్టించి ప్రయాణికుల మీద పడగా అక్కడికక్కడే పాపారావు %జ×% గన్ మెన్.. దేవందర్ అనే . ప్రభుత్వ ఉపాధ్యాయుడు చనిపోయారు బోల్తా పడ్డ లారీని లేపడానికి స్థానిక పోలీసులు మరియు బాటసారులు నానా అవస్థలు పడ్డారు వీరు ఇద్దరు కూడా కొద్దిసేపట్లో విధుల్లోకి హాజరయ్యే లోపే ఒక్కసారిగా మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గూడూరు మొత్తం ఒక్కసారిగా శోకసముద్రం అలుముకున్నాయి.. మృతదేహాలను వెలికి తీసిన అనంతరం గూడూరు మార్చురి కీ తరలించారు లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం తోనే ప్రమాదనికి కారణం అయి ఉండొచ్చు అని స్థానికులు చర్చించు కుంటున్నారు

# రక్తదానం చేయండి ప్రాణ దాతలు కాండి .







**-డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ పాలకవర్గ సభ్యులు.**

**తరంగాలు న్యూస్/తొర్రూర్**

ప్రతి జూన్ 14వ తేదీ నాడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం గా మనం కార్యక్రమం జరుపుకుంటున్న సందర్భంలో ఈరోజు తొర్రూరులోని వికాస్ హైస్కూల్లో హైస్కూల్ పిల్లలకి రక్త దానం మీద వక్తృత్వ పోటీ నిర్వహణకు ముఖ్యఅతిథిగా డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మీద అపోహలను తొలగించుకోవాలని రక్తం దానం చేస్తే మనకు ఏదో శారీరకంగా ఇబ్బందులు వస్తాయని అపోహ చాలామంది ప్రజల్లో నెలకొన్నది అది తప్పు అని రక్త దానం ద్వారా నూతన రక్తం మన శరీరంలో ఉత్పత్తి అవుతుందని రక్త దానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలుగా సమాజంలో మనం ఉంటామని పేర్కొన్నారు కాబట్టి రక్త దాతలను తయారు చేయడంలో మీ యువత పాత్ర ప్రధానంగా ఉండాలని కోరారు రక్త దానం మీద హైస్కూల్ పిల్లలకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో దాదాపు 30 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొని వారి యొక్క ఉపన్యాసాలను ఇచ్చారు అందులో ప్రధమబహుమతి సాయి వికాస్,ద్వితీయ పి. కీర్తన,తృతీయ %=%. అక్షిత్ మరియు రెండు కన్సోలేషన్ బహుమతులను న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించిన డాక్టర్ పి కిరణ్ కుమార్ గారు మరియు మన్నూరు కోటయ్య గారు విజేతలను ప్రకటించిన జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ కమిటీ చైర్మన్ రేగురి వెంకన్న,హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ పాలక సభ్యులు తమెర విశ్వేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ జోన్ చైర్మన్ సారథి వెంకన్న. మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఆలేరు అభివృద్ధికి సహాకారం అందిస్తా

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం రోజు కౌన్సిల్ సమావేశానికి మొదటిసారి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఆలేరు అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగినది. ఆలేరు మున్సిపాలిటీ ఆఫీసును పాత ఆఫీసు స్థానంలోనే మూడు కోట్ల రూపాయలతో కొత్త భవనము నిర్మిస్తానని హామీ ఇచ్చినారు. అలాగే ఆలేరు పట్టణ అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు మంజూరు చేయించానని ఎమ్మెల్యే చెప్పడం జరిగినది. మొత్తం 15 కోట్లు ఆలేరు మున్సిపాలిటీకి మంజూరు చేయించినందుకు కౌన్సిలర్లు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలేరు ఒకటో వార్డు కౌన్సిలర్ చింతల ఫణి సునిత శ్రీనివాస్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్, నీలం పద్మ, సాగర్ రెడ్డి, ఎమ్మెస్ విజయకుమార్, మల్లెల శ్రీకాంత్, అంజనేయులు, లోకేష్,ఉప్పలయ్య, ద్వారపు శంకర్, ఎండి బాబా,జావేద్, మొదలగువారు పాల్గొన్నారు.

# బొడ్రాయి వద్ద ఉన్న రావిచెట్టును నరికిన వారిపైన చర్యలు తీసుకోవాలి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో బొడ్రాయి దగ్గర ఎన్నో సంవత్సరాలుగా ఉన్న రావిచెట్టు వృక్షాన్ని నరికిన వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పల్లెర్ల గ్రామ యువకుడు సోలిపురం నరేందర్ రెడ్డి కోరారు . ఈ సందర్భంగా సోలిపురం నరేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కలను నాటండి చెట్లను పెంచండి అని చెప్తుంటే పల్లెర్ల గ్రామ బొడ్రాయి దగ్గర ఉన్న రావిచెట్టును కొమ్మలను నరికేసి మొండి వృక్షంగా మార్చిన తీరును చూస్తుంటే చాలా బాధగా ఉంది అని అన్నారు . రావిచెట్టును మన దైవ స్వరూపంగా కొలుస్తాం కాని ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా కొంచెం కూడా మానవత్వం లేకుండా ఇష్టం వచ్చినట్లు చెట్లను నరికేస్తే దీనికి ఎవరు భాద్యులు అని ప్రశ్నించారు . ప్రత్యేక అధికారుల పాలనలో చెట్లను రక్షించే బాధ్యత వారికి ఉందా లేదా అన్న సంగతి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు .

# రోడ్లపై మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోండి

## – స్పెషల్ ఆఫీసర్ రాంప్రసాద్



**పినపాక/తరంగాలు**
ప్రధాన రహదారి వెంబడి రోడ్లపై మురుగు నీరు నిల్వ లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పినపాక మండల స్పెషల్ ఆఫీసర్ రాంప్రసాద్ పంచాయతీ అధికారులకు సూచించారు. శుక్రవారం పినపాక మండలంలో ఏడూళ్ళ బయ్యారం, తోగూడెం , పినపాక గ్రామ పంచాయతీలలో ఆయన స్థానిక ఎంపీఓ వెంకటేశ్వరరావుతో కలిసి పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఏడూళ్ల బయ్యారం ప్రధాన రహదారిపై వాటర్ ట్యాంక్ సమీపంలో డ్రైనేజీ నుంచి నీరు బయటకు పోకుండా నిల్వ ఉండడంతో వెంటనే డ్రైనేజీని శుభ్రం చేయించాలని స్థానిక పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో డ్రైనేజీలో నీరు నిలిస్తే దోమలు పెరిగే అవకాశం ఉందని దీంతో విష జ్వరాలు వ్యాపిస్తాయని ప్రజల ఆరోగ్యం కూడా మన బాధ్యత అని గుర్తు చేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సైతం డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. తోగూడెం గ్రామపంచాయతీ లో పర్యటించి అక్కడ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, సెక్రటరీ జయపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆస్తుల కన్నా ఆరోగ్యం ఇవ్వాలి...

## -వరంగల్ ప్రాజెక్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తుల కన్నా ఆరోగ్యం ఇవ్వాలని ఉర్సు సెక్టార్ ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. శుక్రవారం 42 డివిజన్ ఆదర్శ కాలనీ మాలవాడ అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి సందర్శించారు.ఈ సందర్భంగా అక్షరాభ్యాసము, అన్నప్రాసన,గర్భిణీ ఆహ్వానము, అంగన్వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించారు.అనంతరం పిల్లల బరువులు,ఎత్తులు చూసి వారి వయసుకు తగ్గ బరువు ,ఎత్తు లు తెలుపుతూ తల్లిదండ్రులకు పోషణ స్థాయి గురించి వివరించారు. 0 నుంచి 5 సంవత్సరముల పిల్లలు కలిగిన తల్లిదండ్రులు అందరు కూడా అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల తప్పకుండా పిల్లల బరువులు, ఎత్తులు చూపించుకోవాలాన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, జ్యోతి రాణి ,మమత, ఆయా లు యమునా,మమత , ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు ,పిల్లలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు నే మోసం చేస్తున్న నా భర్త పై చర్యలు తీసుకోవాలి


-తండ్రి ప్రేమకు నోచుకోలేని బిడ్డల రోదన
-కుమార్తె ఇల్లంగి విధుల సంయుక్త 16 కుమారుడు అభిలాష్ 18 ఆవేదన
-బీఎస్ఎన్ఎల్ లో సబ్ డివిజనల్ ఆఫీసర్ గా విజయవాడ బెంజ్ సర్కిల్ లో విధులు





**పినపాక /తరంగాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కోర్టునే మోసం చేస్తున్న నా భర్త ఇళ్ళంగి చిట్టిబాబుపై చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశంలో పలు విషయాలు వెల్లడించిన చిట్టిబాబు భార్యఇళ్ళంగి భవాని. 2002లో కుక్కునూరు మండలం ఉప్పేరు గ్రామంలో చిట్టిబాబుతో వివాహం జరిగింది . ఉద్యోగరీత వెస్ట్ బెంగాల్ తీసుకువెళ్లడం జరిగింది. 2 సంవత్సరాలైనా పిల్లలు పుట్టక పోయేసరికి ఇబ్బందులకు గురిచేసిన చిట్టిబాబు. డాక్టర్లు చిట్టి బాబుదే ప్రాబ్లమ్ అని తెలియజేయడంతో అక్కడి నుండి వెళ్లిపోయిన చిట్టిబాబు. తధానంతరం మందులు వాడడంతో వారికి ఇద్దరు సంతానం పాప బాబు జన్మించడం జరిగింది. భార్య గర్భవతిగా ఉన్నప్పుడు భీమవరం అమ్మాయితో బెంగళూరులో అక్రమ సంబంధం పెట్టుకోవడం జరిగింది . అప్పటినుండి భార్యాబిడ్డలకు దూరంగా వివాహేతర సంబంధం పెట్టుకొని బయటనే ఉంటున్న చిట్టిబాబు. గత్యంతరం లేని పరిస్థితులలో బిడ్డలను సాదుకోలేక 2013 లో కోర్టుని ఆశ్రయించడంతో ప్రతినెల 20వేల రూపాయలు మెయింటెనెన్స్ ఇస్తూ వస్తున్నాడు . ఏడు సంవత్సరాల క్రితం 30 వేల రూపాయలు ఇవ్వవలసిందిగా కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అప్పటినుండి 20 వేల రూపాయలే ఇస్తూ వస్తున్నాడు 10000 రూపాయలు ఇవ్వకుండా ఉండడంతో దాదాపుగా 10 లక్షల రూపాయలు వీరికి ఇవ్వవలసి ఉన్నది. ఈనేపథ్యంలో కుమారునికి 18 సంవత్సరములు నిండడంతో అతనికి మెయింటెనెన్స్ ఇవ్వను అంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. గురువారం 10 లక్షల రూపాయలు వారికి ఇచ్చినట్టుగా దొంగ ట్రాన్సాక్షన్ కోర్టుకి సమర్పించిన చిట్టిబాబు. 10 లక్షలు ఇస్తే మా అకౌంట్లో క్రెడిట్ అవుతాయంటూ స్టేట్మెంట్ తీసుకొని విలేకరుల సమావేశంలో చూపిస్తూ వెల్లడించిన భార్య భవాని. చిన్ననాటి నుండి తండ్రి ప్రేమను చూడకుండా పెరిగామని నేడు మా నాన్నని కోర్టు మెట్ల మీదనే చూసుకోవలసిన పరిస్థితి వస్తుందని ఏనాడు కూడా మమ్మల్ని మంచిగా దగ్గర తీసుకోలేదని మాకు ఇవ్వవలసిన మెయింటెనెన్స్ కూడా ఇవ్వకుండా కోర్టునే తప్పుదోవ పట్టించినాడని అతనిపై చర్యలు తీసుకొని మా అమ్మకు మా మాకు తగిన న్యాయం చేయాలని మా నాన్న మా దగ్గరే ఉండే విధంగా కోర్టు అధికారులు సహాయం చేయాలని కోరుతున్న కుమార్తె కుమారుడు. భార్యగా భవాని పేరు ఎస్ ఆర్ లో ఉన్నదని మా పేర్లు దాంట్లో నుంచి తీపించే ప్రయత్నం చేస్తున్నాడని అన్ని దొంగ సర్టిఫికెట్లు తీసుకువచ్చి అధికారులను కోర్టును మోసం చేస్తున్నాడని ఉన్నత ఉద్యోగం చేస్తూ ఉన్నతాధికారులని మోసం చేస్తున్న ఈతగానిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం జరిగేలా చూడాలని బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులను కోర్టు వారిని కోరుతున్న బాధితురాలు భవాని కుమార్తె కుమారుడు. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ ఎస్ బి ఆర్ ఆఫీస్ లో సబ్ డివిజనల్ ఆఫీసర్ గా విజయవాడ బెంజ్ సర్కిల్ లో విధులు నిర్వర్తిస్తున్నా ఇల్లంగి చిట్టిబాబు. కృష్ణాజిల్లా ఉయ్యూరు లో సిద్దబత్తుల ఆరుద్ర ను భార్య ఉండగా 494 కేసు కోర్టులో నడుస్తుండడంగా 2015 లో వివాహం చేసుకున్న చిట్టిబాబు. ప్రస్తుతం మూడో వివాహం చేసుకున్న వారి కొరకు భార్య బిడ్డలను కాదంటూ కోర్టునే మోసం చేస్తున్న భర్త చిట్టిబాబు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్న భార్య భవాని.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి






## -సీసీఎల్ ఏ కమిషనర్ నవీన్ మిత్తల్.

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట నల్గొండ జిల్లా కలెక్టర్లతో సీసీఎల్ నవీన్ మిత్తల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి? తాజా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ధరణి సమస్యల సమగ్ర వివరాలను సీసీఎల్ నవీన్ మిత్తల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధరణి సమస్యల పరిష్కరించేందుకు చేపట్టాల్సిన మార్గాలపై ఆయన తగిన సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నిటిని వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలో 3851 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా యంత్రాంగమంతా పార్లమెంట్ మరియు పట్టభద్రుల ఉప ఎన్నిక ల విధుల్లో నిమగ్నమై ఉన్నందువలన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల్లో 80 శాతం విచారణలు పూర్తి అయినయని, మిగిలిన 20 శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వారం రోజుల్లోగా పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ నందు అనంతరం కలెక్టర్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తులన్నిటిని త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, డిఆర్ఓ రవీందర్ నాథ్,అన్ని మండలాల తాసిల్దార్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జె సి మధుసూదన్ నాయక్ కు వినతి పత్రం

-నా స్థలం నాకు ఇప్పించండి నాగమణి .
-ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ కె వి కృష్ణారావు, భాద్రు నాయక్ దోషుల పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.



**తరంగాలు /ఖమ్మం టౌన్ /**
ఇందిరమ్మ పథకం కింద 2009లో తనకు కేటాయించిన 75 గజాల స్థలం ( ప్లాట్ నెంబర్ ఎ బి 253 ) ను కొందరు కబ్జా చేశారని , తనకు తన స్థలం ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు బాధితురాలు తాడోజు నాగమణి వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం నగరం కు అతి సమీపం లోని కోయ చెలుక రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 192 పరిధిలో వచ్చే పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీ లో ఇందిరమ్మ పథకం కింద 75 చదరపు గజాల స్థలాన్ని మంజూరు చేశారని వినతి పత్రంలో నాగమణి వివరించారు. ఆర్థిక కారణాల దృష్ట్యా ఆ స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకోగా తమకు తెలియకుండా ప్రియాంక అనే ఆమే అక్కడ ఇల్లు కూడా నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సోదరుడు కాంపాటి రాంబాబు తన రాజకీయ పలుకుబడితో పంచాయతీ కార్యదర్శిని కూడా ప్రలోభ పెట్టి , తన కూతురు ప్రియాంక పేరును పంచాయతీ రికార్డులలో ఎక్కించడమే కాకుండా కరెంట్ మీటర్ సైతం ఆమె పేరు మీద తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికి కూడా తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్లాట్ నెంబర్ ఎ – 253 , తాడోజు నాగమణి అనగా తన పేరు మీదే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయమే అనేక దఫాలుగా అనేక మంది అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని వినతిపత్రంలో నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కబ్జా కు గురైన తన స్థలాన్ని తనకు తిరిగి ఇప్పించాలని , తనకు తగిన న్యాయం చేయాలని జెసి మధుసూదన్ నాయక్ విన్నవించారు. బాధితురాలు తాడోజు నాగమణి వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు , కో – చైర్మన్ బాణోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , రవీందర్ నాయక్ , జయ, లలిత బాయి తదితరులున్నారు.

## మన గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మన గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు అవగాహన సదస్సునిర్వహించారు. ఈసందర్భంగా,మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ సేంద్రీయ రసాయనిక ఎరువుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్,మార్కెటింగ్ మేనేజర్,జానకయ్య,మన గ్రోమోర్ వలిగొండ మేనేజర్ రమేష్,ఫీల్డ్ ఆఫీసర్ రాజు,అనిల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య,రైతులు అంజయ్య,సాలయ్య, పాపయ్య, బాలకృష్ణ,ఉపేందర్, సురేష్, రాములు,కిరణ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రుక్మిణి సత్యభామజి వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవాలు..





**-హాజరైన శ్రీ శ్రీ శ్రీ త్రిజండి చిన్న జీయర్ రామానుజ జీయర్ స్వామి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్ బత్తుల లక్ష్మారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలోని గీతామందిర్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవస్థానం నందు శుక్రవారం ద్వితీయ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా, శ్రీ శ్రీరామానుజ చిన్న జీయర్ స్వామి హాజరైపాల్గొన్నారు.. గీతా మందిర్ ఆలయఅధ్యక్షులు బండారు కుశలయ్య ఆహ్వానం మేరకు పాల్గొన్నారు ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా అమ్మవార్ల స్వామివారి కల్యాణోత్సవం జరిగాయి రామానుజల స్వామి వారి పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది భక్తులు పాల్గొన్నార కళ్యాణోత్సవం లో పాల్గొని శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి దర్శించుకుని ఆయన మంగళశాసనాలు తీసుకున్నారు.

# గంజాయి మత్తులో యువత

**-యువతలో మార్పును తీసుకొచ్చే దిశలో వలిగొండ పోలీసులు.**





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోఎవరైనా గంజాయి,విక్రయించినట్లైనా సేవించినట్లైనా తెలిసిన సమాచారం ఇవ్వగలరని,వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపిన,ఎన్ డి పి ఎస్ చట్టం అంటే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం ఒక వ్యక్తి ఉత్పత్తి/తయారీ/సాగు,స్వాధీనం,అమ్మకం, కొనుగోలు,రవాణా, నిల్వ మరియు/లేదా ఏదైనా మాదక ఔషధం లేదా సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం నుండినిషేధిస్తుంది. మొదట1985 లో అమలులోకి వచ్చినది ఈ చట్టం,చట్టం ప్రకారం,నార్కోటిక్ డ్రగ్స్‌లో కోకా లీఫ్,గంజాయి (జనపనార)నల్లమందు మరియు గసగసాల గడ్డిఉన్నాయి,మరియు సైకోట్రోపిక్ పదార్థాలలో ఏదైనా సహజ లేదా సింథటిక్ పదార్థం లేదా సైకోట్రోపిక్ పదార్థాల ద్వారా తీయబడిన ఏదైనా ఉప్పు (పౌడర్) లేదా తయారీ ఉంటుంది. సైకోట్రోపిక్ డ్రగ్మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు దాని అక్రమ రవాణా యొక్క పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ చట్టం కింద జరిమానాలు తీవ్రంగా ఉంటాయి. ఈ చట్టం కింద నేరాలకు ఒక సంవత్సరం నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు నేరాన్ని బట్టి జరిమానావిధించబడుతుంది. చట్టం ప్రకారం,ప్రేరేపణ, నేరపూరిత కుట్ర మరియు నేరానికి పాల్పడే ప్రయత్నాలు కూడా నేరానికి సమానమైన శిక్షను పొందుతాయి. జనేరం చేయడానికి సిద్ధపడటం కూడా సగం పెనాల్టీని ఆకర్షిస్తుంది. పునరావృత నేరాలకు ఒకటిన్నర రెట్లు జరిమానా మరియు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష విధించబడుతుంది. ఎన్ డి పి ఎస్,చట్టంలోని నిబంధనల ప్రకారం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో 1986లో ఏర్పాటైంది. ఎన్ సి బి అనేది మాదకద్రవ్యాల చట్ట అమలుకు సంబంధించి వివిధ మంత్రిత్వ శాఖలు,ఇతర కార్యాలయాలు %డ% రాష్ట్ర/కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమన్వయం చేయడానికి మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగానికి సంబంధించిన విషయాలకు సంబంధించి బాధ్యత వహించే నోడల్ ఏజెన్సీ చట్టం ప్రకారం,చట్టం కింద దోషిగా నిర్ధారించబడిన డ్రగ్-సంబంధిత నేరాల నుండి వ్యక్తి సంపాదించిన ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు, స్తంభింపజేయవచ్చు మరియు జప్తు చేయవచ్చు,ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం శిక్షలు అన్ని నేరాలు నాన్ బెయిలబుల్ 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష అలాగే,మాదకద్రవ్యాల దోషులు ఉత్తీర్ణత, ఉపశమనం మరియు ఉత్తీర్ణులైన శిక్షలను మార్చడం ద్వారా ఎటువంటి ఉపశమనం పొందలేరు. నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ తగ్గింపు (ఎన్ ఎ పి డి డి ఆర్) ఈ లక్ష్యాల దిశగా పనిచేస్తుంది. ఎన్ డి పి ఎస్ చట్టం యొక్క ముఖ్య లక్షణాలు ఏమిటి?నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలచట్టం,1985 కూడా ఎన్ డి పి ఎస్ చట్టంగాపిలువబడుతుంది, ఏదైనా మత్తుమందు లేదా సైకోట్రోపిక్ పదార్థం యొక్క ఉత్పత్తి,సాగు, అమ్మకం,కొనుగోలు, రవాణా,నిల్వ మరియు/లేదా వినియోగంతో కూడిన ఏదైనా కార్యాచరణలో పాల్గొనకుండా ఏ వ్యక్తినినిషేధిస్తుంది. నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల మధ్య తేడా ఏమిటి?వైద్యదృక్కోణంనుండి,సైకోట్రోపిక్స్ అనేది ఒక వ్యక్తి యొక్క స్పృహ లేదా అపస్మారక మానసిక జీవితంపై మనస్సుపై పనిచేసే రసాయన పదార్థాలను నిర్దేశిస్తుంది. నార్కోటిక్స్‌లో మూర?త్వం,కండరాల సడలింపు మరియు సున్నితత్వాన్ని తగ్గించడం లేదా తొలగించడం వంటి పదార్థాలు ఉంటాయి. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన మాకు సమాచారం ఇవ్వగలరని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనం అదపుతప్పి వ్యక్తి మృతి....

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



ద్విచక్ర వాహనం అదపుతప్పి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి బత్తల పాలెం గ్రామానికి చెందిన జింకల సైదులు అను వ్యక్తి తన యొక్క కూతురు చేన్నబోయిన పూజిత మిర్యాలగూడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయింది. వారిని చూడటానికి వచ్చి తిరిగి తన సొంత గ్రామమైన బత్తల పాలెం కు తన ద్విచక్రవాహనం (టి యస్ 05 ఎఫ్ హెచ్ 1854) పై వెళుతుండగా మార్గ మధ్యలో కొత్తగూడెం గ్రామ శివారులోని హెచ్ పిపెట్రోల్ బంక్ దాటిన తర్వాత జింకల సైదులు నడుపుతున్న ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలుకావడం తో సైదులు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మృతుని భార్య జింకల సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గోరంట్యాల గ్రామంలో భారీ వర్షానికి నేలకొరిగిన మినీ బస్టాండ్



**తరంగాలు-గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో కామారెడ్డి టు కరీంనగర్ రోడ్డు మార్గంలో నిర్మించిన మినీ బస్సు షెల్టర్ ఈరోజు భారీ ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి రేకులు లేచిపోయి సపోర్ట్ పిల్లర్స్ కూలిపోవడం జరిగింది అట్టి సమయంలో బస్టాండ్ లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది లేకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడేది వర్షం వెలసిన తర్వాత గ్రామస్తులందరూ ఎవరికి ఏం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు

# నారాయణ పాఠశాలలో ధర్నా

**-పుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేయించిన బీసీ సంఘం నాయకులు తిరుమలగిరి అశోక్**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడలో నారాయణ పాఠశాలలో పెద్ద మొత్తంలో విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, అడ్మిషన్ ఫీజుల పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పాఠశాలలను బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పుస్తకాలు అమ్ముతున్నటువంటి నారాయణ పాఠశాల గదిని సీజ్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో నారాయణ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు నారాయణ విద్యాసంస్థలతో ములాకత్ అవ్వడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు విద్యాశాఖ అధికారులు అంటే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో యూనిఫార్మ్, పుస్తకాలు, అత్యధిక ఫీజులు, అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలకు తొత్తులుగా మారి విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక శోభకు గురిచేస్తున్నారు ఇలాంటి విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు మిర్యాలగూడలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్నటువంటి నారాయణ పాఠశాల గదిని బీసీ సంఘం నాయకులు ఆందోళన చేసి సీజ్ చేయించడం జరిగింది మిర్యాలగూడ పట్టణంలో ఏ పాఠశాలలైన పుస్తకాలు యూనిఫాం అత్యధిక ఫీజులు వసుందో చేస్తే పాఠశాలల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలో చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో... బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, తాళ్లపల్లి సురేష్, ఆర్లపూడి శ్రీను, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, ఉపేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## అధికార లాంచనాలతో కానిస్టేబుల్ పాపారావు దహన సంస్కారాలు

**తరంగాలు-గూడూరు**



గూడూరు మండల పోలీస్ స్టేషన్లో సీఐ గన్ మెన్ గా విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ధనసరి పాపారావు తేదీ 14. 6 .2024 రోజున ఉదయం 6:30 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మహబూబాబాద్ పోలీస్ వారు అధికార లాంఛనాలతో సదరు పోలీస్ కానిస్టేబుల్ పాపారావు యొక్క దహన సంస్కారాలు జరపడం జరిగింది

## యాదవ సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు



**పుట్టపర్తి -తరంగాలు**

యాదవ సామాజిక వర్గ ముద్దుబిడ్డ సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసారి పోటీ చేసి గెలుపొంది ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఆరోగ్య కుటుంబ సంక్షేమ మెడికల్ ఎడ్యుకేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుట్టపర్తి పట్నంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, యాదవ సంఘం వ్యవహారాల జిల్లా ఇంచార్జ్ కిరణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పళ్ళ సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం సత్య సాయి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కొత్తపేటలో గంజాయి బ్యాచ్ వీరంగం..



**ఎల్బీనగర్ తరంగాలు**

అర్ధరాత్రి వరకు రోడ్డుపై బైఠాయించి గంజాయి తాగుతున్న పోకిరీలు. అక్కడి నుండి వెళ్లాలని చెప్పిన ఇంటి ఓనర్ జనార్దన్ నాయుడు.. మమ్మల్ని వెళ్లమంటావా అంటూ జనార్దన్ నాయుడు పై గంజాయి బ్యాచ్ కర్రలతో, రాళ్లతో దాడి. గంజాయి బ్యాచ్ దాడిలో తీవ్రంగా గాయపడ్డ జనార్దన్ నాయుడు. సరునగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన జనార్ధన్ కుటుంబ సభ్యులు. జనార్దన్ పై దాడి చేస్తున్న దృశ్యాలను సెల్ ఫోన్ లో తీసిన స్థానికులు. ప్రతిరోజు కాలనీలో బయటి నుండి వచ్చి న్యూసెన్స్ చేస్తున్నారని చెబుతున్న స్థానికులు..
జనార్ధన్ ఫిర్యాదుతో గంజాయి బ్యాచ్ ను అరెస్ట్ చేసిన సరూర్ నగర్ పోలీసులు..

## గోరంట్యాల గ్రామంలో భారీ వర్షానికి నేలకొరిగిన మినీ బస్టాండ్



**తరంగాలు-గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో కామారెడ్డి టు కరీంనగర్ రోడ్డు మార్గంలో నిర్మించిన మినీ బస్సు షెల్టర్ ఈరోజు భారీ ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి రేకులు లేచిపోయి సపోర్ట్ పిల్లర్స్ కూలిపోవడం జరిగింది అట్టి సమయంలో బస్టాండ్ లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది లేకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడేది వర్షం వెలసిన తర్వాత గ్రామస్తులందరూ ఎవరికి ఏం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు

## టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ముజీబ్ కు సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

టీఎన్జీవో యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ కేంద్ర సంఘం భవనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియామకం కాబడిన ఎండి ముజీబ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్జిఎస్ ముందు వరసలో ఉంటుందని ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని వారన్నారు, అలాగే ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఉపాధ్యక్షులు గద్దల రాజు, దుర్గారావు, చందర్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న

**-బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జూన్ 14 వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం , రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. 28/08/2005 రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడవద్దు. రక్తం దొరకక ఎవరు కూడా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో గత 19 సంవత్సరాలుగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అనే కార్యక్రమంలో భాగంగా రక్తదానంపై అవగాహన , తలసేమియా చిన్నారుల కోసం చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం,2005 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 34సార్లు ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జిల్లాలో అత్యధికంగా రక్తదానం చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా ఐఏఎస్ చేతుల మీదుగా హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా అవార్డు రావడానికి సహకరించిన హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గానికి, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ , ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులకు , బంధుమిత్రులకు, గురువులకు, రక్తదాతలకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## అంగన్ వాడి కేంద్రాల అధ్వర్యంలో బడి బాట కార్యక్రమం

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**




అంగన్వాడి కేంద్రాల అధ్వర్యంలో బడి - బాట కార్యక్రమం నిర్వహించినట్లు సీడీపీఓ డేబోర తెలిపారు.శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు వర్ధన్నపేట ఆధ్వర్యంలో గ్రామంలోని ఐదు అంగన్వాడి కేంద్రాల టీచర్లు బడి - బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించనున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో పలు కాలని లలో అవగాహన ర్యాలీ తీశామన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఉన్నత విద్యనభ్యసించిన ఉపాధ్యాయులు ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రం లో 8 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చంద్రకళ, అంగన్వాడి టీచర్లు,సుజాత,సాయి బీబీ,మాధవి, భాగ్యలక్ష్మి, భారతి,అయలు,పిల్లల తల్లిదండ్రులు, ఏ ఎన్ ఎం రమాదేవి ఆశలు సువర్ణ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే లు గండ్ర సత్యనారాయణ రావు ఆది శ్రీనివాస్

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



శుక్రవారం వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు ఆలయ ఈ.ఓ శ్రీమతి శేష భారతి, ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించి అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఆది శ్రీనివాసులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదంలో అందజేశారు.అనంతరం రీజినల్ ఈపీఎఫ్ కమిషనర్ అర్జున్ టుక్రల్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు పూజానంతరం ఆలయ స్నపన మండపంలో కమిషనర్ అర్జున్ టుక్రల్ కి మహదాశివశం నిర్వహించి శేష వస్త్రం బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి సూర్య ప్రకాష్ తదితరులు ఉన్నారు

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**-గామా జిల్లా కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్**





**నాగర్ కర్నూల్: పృధ్వీ న్యూస్**

నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలోని నిరుపేదలకు శుక్రవారం గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గ్రామస్థులతో కలిసి నిత్య వసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ 12 మంది నిరుపేదలను గుర్తించి వారికి ఉచితంగా గోధుమపిండి, మంచినూనే, సెనగ పప్పు, సబ్బు లు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ గామా ఫౌండేషన్ పేద ప్రజలకూ సరుకులు ఇవ్వడం. అభినందనీయమన్నారు. సరుకులు మూడునెలల వరకు పంపిణీ చేస్తామన్నారు. తర్వత మళ్ళీ సభ్యులూ రెనువల్ చేసుకుంటే మళ్ళీ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటో ఒకరికి సరుకులు ఒకరికి జీవన భృతి కింద 1000 అదజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామం లో ఉన్న ప్రతి ఒక్కరూ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటే సరి తపని సరిగా గామా సంస్థ లో సభ్యత్వము తిస్కుంటే సంస్థ వున్న అన్ని రోజులు సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. కావున నిరుపేదలు ఈ అవకాసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామపెద్దలు చిత్రసేనారెడ్డి, రాజు నాయక్, శంకర్, గామా ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ లు బొజ్య నాయక్, గుడి శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

MOVIES TIME



తరంగాలు
Tharangalu Daily News Paper

# ఈ జన్మలో కుదరలేదు.. వచ్చే జన్మలో పెళ్లి చేసుకుంటా..

## లావణ్య అదిరిపోయే ఆన్సర్



అందాల రాక్షసి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకులను పలకరించింది అందమా ముద్దుగుమ్మ లావణ్య త్రిపాఠి. తొలి సినిమాతోనే తన నటనతో, అందంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. కానీ అందాల రాక్షసి సినిమాలో లావణ్య నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఆతర్వాత తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది ఈ చిన్నది. కానీ సాలిడ్ హిట్ మాత్రం అందుకోలేకపోయింది. ఇక సీనియర్ హీరో నాగార్జునకు జోడిగా సోగ్గాడే చిన్నినాయనా సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత లావణ్య వరుసగా సినిమాలు చేసింది. ఈ క్రమంలోనే మెగా హీరో వరుణ్ తేజ్ తో రెండు సినిమాలు చేసింది. అదే సమయంలో ఈ ఇద్దరూ ప్రేమలో పడ్డారు. ఆ ప్రేమ కాస్త పెళ్లి వరకు వెళ్ళింది. గత ఏడాది వరుణ్ , లావణ్య పెళ్లి గ్రాండ్ గా జరిగింది. ఈ పెళ్ళిలో మెగా ఫ్యామిలీ మొత్తం సందడి చేశారు ఇదిలా ఉంటే తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించింది లావణ్య. ఈ క్రమంలో ఓ నెటిజన్ ఈ జన్మకు కుదరలేదు వచ్చే జన్మలో మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాయి అని అన్నాడు. దానికి లావణ్య పెళ్లిళ్లు స్వర్గంలో నిర్ణయించబడతాయి. నేను దాన్ని నమ్ముతా.. ఈ జన్మలోనే కాదు ఏడు జన్మల్లోనూ అతనే భర్తగా వస్తారని నమ్ముతాను అని చెప్పుకొచ్చింది.




# ఆ లేడీ బాస్ ఎవరో తెలిసిపోయింది..

## నితిన్ రాబిన్‌హుడ్ లుక్ వైరల్


వెంకీ కుడుముల దర్శకత్వంలో టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమా రాబిన్‌హుడ్ లేడీ బాస్ ల్యాండింగ్ అవుతున్నట్టు తెలిపిన మేకర్స్.. ఇంతకీ ఆ లేడీ బాస్ ఎవరనేది సస్పెన్స్‌లో పెట్టారు. ముందుగా ఇచ్చిన అప్‌డేట్ ప్రకారం ఆ లేడీ బాస్ ఎవరో క్లారిటీ ఇచ్చారు. ఆ భామ ఎవరో కాదు శ్రీలీల ఈ బ్యూటీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్‌ను షేర్ చేశారు ఈ లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే రాబిన్‌హుడ్ గ్లింప్స్ వీడియోలో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు అంటూ సాగుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.

ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# అప్పటికి ఇప్పటికి తరగని అందంతో ప్రియమణి.




ప్రముఖ నటి ప్రియమణి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. దక్షిణాదితో పాటు బాలీవుడ్ లోనూ ఈ అందాల తారకు మంచి క్రేజ్ ఉంది. పరుత్తి వీరన్ సినిమాకు జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న ఘనత కూడా ఈ ముద్దుగుమ్మ సొంతం అటు వెండితెర, ఇటు బుల్లితెరపై దూసుకుపోతోన్న ప్రియమణి పలువురు సినీ ప్రముఖులు, అభినందనలు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే ప్రియమణి ఇప్పుడు సినిమాలు, టీవీ షోలు, వెబ్ సిరీస్ లతో బిజీ బిజీగా ఉంటోంది దీనికి తగ్గట్టుగానే కోట్లలో రెమ్యునరేషన్ అందుకుంటోంది. రాజ్, డీకే దర్శకత్వంలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌లో సుచిత్ర పాత్రలో నటించి అందరి మన్ననలు పొందింది ప్రియమణి 2003లో తెలుగులో 'ఎవరే అతగాడు' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది ప్రియమణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. తర్వాత తమిళం, మలయాళం, కన్నడ చిత్రాల్లో నటించి మెప్పించింది. స్టార్ హీరోల పక్కన గ్లామరస్ హీరోయిన్ పాత్రలు చేస్తూనే, లేడీ ఓరియంటెడ్ సినిమాల్లోనూ నటిస్తోంది. ఇదిలా ఉంటే తన మొదటి పారితోషకం గురించి ఓ సందర్భంలో ఇలా చెప్పుకొచ్చింది ప్రియమణి కాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌కి కోటి రూపాయలు అందుకున్నట్లు సమాచారం. గతేడాది షారుఖ్ ఖాన్ తో కలిసి ఆమె నటించిన 'జవాన్' సినిమా విడుదలై సూపర్ హిట్ అయింది. ఈ ఏడాది ప్రియమణి చాలా బిజీగా ఉంది భామాకలాపం 2', 'ఆర్టికల్ 370' ఇప్పటికే విడుదలయ్యాయి. 'మైదాన్' చిత్రం ఏప్రిల్ 10న విడుదలై ఓ మోస్తరు హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి గాను ఆయన 2 కోట్ల రూపాయల రెమ్యూనరేషన్ అందుకున్నట్లు సమాచారం



# పుష్ప-2 షూటింగ్‌లో తగ్గిన వేగం

## -విడుదల ఆలస్యం తప్పదన్న టాక్

ఐకాన్ స్టార్ గా అభిమానులు పిలుచుకునే అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రీకరణలో బిజీగా వున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా చిత్రాన్ని త్వరగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. అయితే 'పుష్ప 2' సినిమా ఆగస్టు 15న విడుదలవుతుంది అని ఇప్పటివరకు ఘంటాపథంగా చెప్పుకువస్తున్న చిత్ర నిర్వాహకులు ఇప్పుడు ఆ సినిమా ఆ తేదీకి రావటం లేదని అంటున్నట్టుగా పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. ఇంకా చిత్రీకరణ చెయ్యాల్సిన సన్నివేశాలు చాలా ఉన్నాయని, అవి కాకుండా పోస్ట్ ప్రొడక్షన్ పని కోసం సుకుమార్ చాలా సమయం అడిగారని కూడా తెలుస్తోంది. అయితే చిత్ర నిర్మాతలు సుకుమార్ పై చాలా ఒత్తిడి తెచ్చి ఎలా అయినా ఆగస్ట్ 15న విడుదల చేయించాలని విశ్వ ప్రయత్నాలు చేసినట్టుగా కూడా తెలుస్తోంది. అయితే ఒత్తిడితో పని చెయ్యడం చాలా కష్టమని, తనకి తగినంత సమయం ఇవ్వాలని, అందుకని ఆగస్టు 15వ తేదీకి సినిమా రావటం కూడా కష్టమని దర్శకుడు నిర్మాతలతో చెప్పినట్టుగా వార్తలు పరిశ్రమలో నడుస్తున్నాయి. ఇప్పుడు చిత్ర నిర్మాతలు కొత్త తేదీ కోసం వెతుకులాట ప్రారంభించారని కూడా తెలిసింది. అయితే దగ్గరలో వాళ్ళకి ఎటువంటి తేదీలు కనపడలేదని, ఎందుకంటే వేరే పెద్ద సినిమాలు ఆ సమయంలో విడుదలకు ఉన్నాయని, అందువలన ఏకంగా డిసెంబర్ నెలలో విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేసుకుంటున్నటుగా తెలిసింది. ఒకవేళ 'పుష్ప 2' డిసెంబర్ నెలలో విడుదలైతే ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుందా అని కూడా చిత్ర నిర్వాహకులు ఆలోచిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఏమైనా కూడా 'పుష్ప 2' విడుదల వాయిదా పడటం మాత్రం ఖాయం అని పరిశ్రమలో అంటున్నారు. అందువలనే ఎన్టీఆర్, శివ కొరటాల కాంబినేషన్ లో వస్తున్న 'దేవర' విడుదల ముందుకు జరిపినట్టుగా తెలుస్తోంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు, రష్మిక మందన్న ఇందులో కథానాయికగా నటిస్తోంది.



# చిన్నప్పుడు కరాటే కిడ్ ఇప్పుడు కుర్రోళ్ల క్వీన్

సినీ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా రాణించడం అంటే మాములు విషయం కాదు. బ్యూటీ, టాలెంట్‌తో పాటు కాస్త.. లక్ కూడా ఉండాలి. ఇక దశబ్దాల తరబడి ఇండస్ట్రీలో రాణించడం త్రిష, నయనతార లాంటి కొందరికే దక్కుతుంది. ఫేమ్ పోకుండా ఎప్పుడూ.. స్టార్ హీరోయిన్‌గా రాణించాలంటే.. చాలా క్వాలిటీస్ ఉండాలి. ఫీమేల్ లీడ్ సినిమాలతో కూడా ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురాగలగాలి. ఇప్పుడు మనం చెప్పుకుంటున్న హీరోయిన్ కూడా ఆ కేటగిరీకి చెందినవారే. అవును.. పై ఫోటోలో కరాటే డ్రస్‌లో కనిపిస్తున్న ఈ చిన్నారి.. ఇప్పుడు సౌత్‌లో ఓ స్టార్ హీరోయిన్ గా వెలుగుతోంది. ఆమెకు ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఓ రేంజ్‌లో ఉంది. ఇంతకీ పై ఫోటోలో కనిపిస్తున్న ఆ చిన్నారి ఎవరో కనిపెట్టగలిగారా.. ను మరెవరో కాదు తొలి సినిమాతోనే ప్రేమక్షుల్ని మాయ చేసిన సమంత. 2010లో నాగ చైతన్య సరసన 'ఏ మాయ చేశావే సినిమా'తో హీరోయిన్‌గా ఇంట్రడ్యూస్ అయింది ఈ బ్యూటీ. ఇక తొలి సినిమాతోనే కుర్రాళ్ల హాట్ ఫేవరెట్‌గా మారింది. సామ్ అందం, అద్భుతమైన నటనకు అందరూ ముగ్ధులయ్యారు. ఆ తర్వాత ఆమె వెనుతిరిగి చూసుకోలేదు. వరస అవకాశాలతో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలందరి సరసన నటించి.. మెప్పించిం ఇక హీరో అక్కినేని నాగ చైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న సమంత.. ఆ తర్వాత అభిప్రాయ బేధాలతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడింది. దాని చికిత్స కోసం.. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. మరోసారి మంచి కమ్ బ్యాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇక సమంతను చాలామంది రియల్ లైఫ్ ఫైటర్ అంటుంటారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**